
నాగర్‌కర్నూల్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి


కల్వకుర్తిలో..


చారకొండలో..


మన్ననూరులో..


లింగాలలో మార్కెట్ ఎదుట పూజలు చేస్తున్న భక్తులు

ఉండ్రాలయ్యా.. దండాలయ్యా

వీధి వీధిన ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి ప్రతిమ, ఇంటింటా కొలువుదీరిన బొజ్జ గణపయ్య వేడుకలతో జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. వినాయక నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మండపాల ఎదుట మహిళలు బొడ్డెమ్మలు ఆడుతూ సందడి చేశారు. కొన్ని చోట్ల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. యువకులు నృత్యాల్యు చేస్తూ ఆకట్టుకున్నారు. పలు కాలనీలలో కొవుదీరిన వినాయక ప్రతిమలను కుటుంబసభ్యులతో దర్శించుకొని పరవశించిపోయారు. భక్తులకు అన్నదాన ప్రసాదాలు వితరణ చేశారు. – సాక్షి, నెట్‌వర్క్

క్లుప్తంగా

అథ్లెటిక్స్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

కందనూలు/బిజినేపల్లి: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు వివిధ విభాగాల్లో 30 మంది క్రీడాకారులను ఎంపికయ్యారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి స్వాములు శుక్రవారం తెలిపారు. అదేవిధంగా బిజినేపల్లి మండలంలోని నందివడ్డెమాన్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన గణేష్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక అయ్యారు.

డ్రంకెన్‌డ్రైవ్ కేసులో శిక్ష

నాగర్‌కర్నూల్ క్రైం: జమిస్తాపూర్ గ్రామానికి చెందిన భగవంత్, తమ్ములసూగురు గ్రామానికి చెందిన బంగారయ్య, కార్వంగ గ్రామానికి చెందిన మహేష్, గౌరారం గ్రామానికి చెందిన చెన్నస్వామి, దేశిటిక్యాల గ్రామానికి చెందిన చెన్నయ్య, తూడుకుర్తికి చెందిన సురేష్, నాగర్‌కర్నూల్‌కు చెందిన రాఘవేందర్‌లు డ్రంకెన్‌డ్రైవ్‌ల పట్టుబడ్డారు. వీరిని శుక్రవారం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శృతిదూత ఎదుట హాజరుపర్చగా వారికి ఒకరోజు జైలు శిక్షతో పాటు రూ. 1000 జరిమానా విధించినట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

తాడూరు: డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిని ఏడుగురికి రూ.1000 చొప్పున జరిమానా, ఒక రోజు కోర్టు ఆవరణలో శిక్ష జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శృతిదూత విధించినట్లు ఎస్ఐ గురుస్వామి తెలిపారు.

కల్వకుర్తి టౌన్: డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరిని కల్వకుర్తి జూనియర్ సివిల్ కోర్టులో ప్రవేశపెట్టారు. జడ్జి కావ్య ఊర్కొండ మండలంలోని మాధారంకు చెందిన రాజశేఖర్‌కు ఒక రోజు, చారకొండ మండలంలోని తుర్కలపల్లికి చెందిన రమేష్‌కు రెండు రోజుల జైలుశిక్షతో పాటుగా, ఇద్దరికి చెరో రూ.100 జరిమానాను విధించినట్లు ఎస్ఐ మాధవరెడ్డి వివరించారు.

సమస్యలను పరిష్కరించాలి

అచ్చంపేట రూరల్: తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయిలు, కళాకారుల వేదిక జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం అచ్చంపేటలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యమకారులను గుర్తించి, ప్రభుత్వం వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. 250 గజాల ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. నెలకు రూ. 30వేలు గౌరవ వేతనం, ఉచిత బస్సు పాసులు అందజేయాలన్నారు. ఈనెల 31న అచ్చంపేటలో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సంజీవ్‌కుమార్, బాలస్వామి, బాలకాశి, వెంకటస్వామి, రమేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ



పెద్దకొత్తపల్లి: మండలంలోని ఆదిరాలలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను కాంగ్రెస్ నాయకులు రామస్వామి, కుర్మయ్య, మల్లేష్‌లు శుక్రవారం పంపిణీ చేసి మాట్లాడారు. నిబంధనల మేరకు ఇల్లు నిర్మించుకుంటే బిల్లులు విడతలు వారీగా అందుతాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మల్లేష్, సుధాకర్, దేవేందర్, పంచాయతీ కార్యదర్శి సంధ్య పాల్గొన్నారు.

సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

లింగాల: పంటల సాగుకు అవసరమైన వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై విక్రయించుటకు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయాధికారి అనిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ, ఇతరులకు 40 శాతం సబ్సిడీ ఉంటుందని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్, పట్టాదార్ పాసు బుక్కు జిరాక్స్ కాపీలను జత చేసి ఏఈఓలకు అందజేయాలని కోరారు.

కొల్లాపూర్‌లో 30 మి.మీ వర్షపాతం

కొల్లాపూర్: పట్టణంలో గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు 30.4 మి.మీ వర్షం కురిసింది. శుక్రవారం రోజంతా పొడి వాతావరణం నెలకొంది. వర్షం కారణంగా వాగులు ఉధృతంగా ప్రవహించాయి. పలు చోట్ల పంటపొలాల్లో వర్షపు నీరు నిలిచింది. పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్


తిమ్మాజిపేటలో ధ్యాన్‌చంద్ జయంతిలో పాల్గొన్న ఉపాధ్యాయులు


కల్వకుర్తి విద్యార్థులకు నగదు బహుమతులను అందజేస్తున్న ప్రిన్సిపాల్ యామిని

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్‌లోని పలు మండలాల్లో శుక్రవారం ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా క్రీడా దినోత్సవం నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలోని సీబీఎమ్ కళాశాలలో ఉన్న గురుకుల పాఠశాల విద్యార్థులకు 3కే రన్ నిర్వహించి బహుమతులు అందజేశారు. స్టేడియం గ్రౌండ్ ఆవరణలో జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలలో రాణించిన క్రీడాకారిణులను ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. కొల్లాపూర్‌లో పీఈటీలను సన్మానించారు. తిమ్మాజిపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు పలు క్రీడా పోటీలు నిర్వహించారు. బల్మూరు మండలం కొండనాగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్లాస్‌మెట్ ఆధ్వర్యంలో కబడ్డీ, ఖో-ఖో, స్కిప్పింగ్ పోటీలు ఏర్పాటు చేశారు. వెల్దండ మండలం గుండాల ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల, తిమ్మాజిపేట మండలం జెడ్పీహెచ్ఎస్‌లో ధ్యాన్‌చంద్‌కు ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. తాడూరు మండలం ఇంద్రకల్ పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ ప్రతిభను వివరించారు. తెలకపల్లి మండలం పెద్దపల్లి ఉన్నత పాఠశాలలో ఖోఖో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఓ సుజాత తిమ్మాజిపేట, తెలకపల్లి ఎంఈఓలు సత్యనారాయణ శెట్టి, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి టౌన్: యూరియా సరఫరాపై డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయాధికారులు, పీఏసీఎస్ అధికారులు, డీలర్లతో యూరియా కొరతపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వ్యవసాయ సీజన్ ముగిసే వరకు ప్రతి పీఏసీఎస్ అగ్రో సేవా కేంద్రాలు, ఎరువుల దుకాణాల వద్ద ఒక్కో వ్యవసాయాధికారిని నియమించి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. రైతులు ఎక్కడా క్యూలైన్లలో నిలపడకుండా వెంటనే వారికి ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మసీలా సంజీవ్ యాదవ్, ఏడీఏ కిరణ్ కుమార్, తహసీల్దార్ ఇబ్రహీం, డివిజన్ పరిధిలోని ఏఓలు సురేష్, శోభ, సీఐ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి, ఏఈఓలు, పీఏసీఎస్ అధికారులు, ప్రైవేటు దుకాణాదారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొండల్, రమాకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

మాతృభాషను మరువొద్దు


కల్వకుర్తిలో గిడుగు రామమూర్తికి నివాళులర్పిస్తున్న కళాశాల లెక్చరర్లు

బిజినేపల్లి: ఎవరు కూడా మాతృభాషను మరువొద్దని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ డా.బాలకృష్టారెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ ఉన్నత విద్యామండలి ప్రాంగణంలో తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని పాలెం డిగ్రీ కళాశాల సీపీడీసీ మెంబర్ డా.ప్రతాప్ కౌటిల్యను సన్మానించారు. సైన్స్ సాహిత్యంలో ప్రతాప్ కౌటిల్య చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమంలో ఉన్నత విద్యా జాయింట్ డైరెక్టర్ డా.రాజేందర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

వెల్దండ: మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుండాలలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు అ అక్షర ఆకారంలో ప్రదర్శనగా కూర్చున్నారు. ప్రిన్సిపాల్ భాస్కర్, వైస్ ప్రిన్సిపాల్ రీనా పాంచల్, ఉపాధ్యాయులు అనిల్, అవనీష్, వేద్‌పాల్, దీపక్, చంద్రబాబు, ఇలియాస్, కీర్తి, అనీషా, గీతు, కవిత, అరుణ, అఖిల తదితరులు ఉన్నారు.

తెలుగు భాషను గౌరవించాలి

కల్వకుర్తి టౌన్: వ్యవహారిక భాష తెలుగును ప్రతిఒక్కరూ గౌరవించాలని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీపాదశార్వాణి అన్నారు. శుక్రవారం గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, లెక్చలర్లు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం


బల్మూర్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న బీజేపీ నాయకులు

బల్మూర్: రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం అయ్యిందని బీజేపీ మండల అధ్యక్షుడు బాలస్వామి విమర్శించారు. మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను తహసీల్దార్ శ్రీకాంత్‌కు ఎంపీడీఓ సూపరింటెండెంట్ జగదీశ్వర్‌కు అందజేశారు. సైదులుయాదవ్, పెద్దయ్య, బాలకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

ఉప్పునుంతల: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరుతూ శుక్రవారం బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ ప్రమీలకు వినతిపత్రం సమర్పించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు తోళ్ల మహేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయ్యిందని విమర్శించారు. సురేందర్‌రెడ్డి, కొండల్‌గౌడ్, అఖిల్‌రెడ్డి, అంజి పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన నాయకులు

పెద్దకొత్తపల్లి: మండలంలోని చెన్నపురావుపల్లి ప్రాథమిక పాఠశాలను బీజేపీ నాయకులు శుక్రవారం సందర్శించారు. బీజేపీ మండల అధ్యక్షుడు పరశురాముడు పాఠశాలలో నెలకొన్న సమస్యలను హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు. పై పెచ్చు లూడటంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల్‌యాదవ్, శివ, సుధార్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో సేవాదృక్పథం

బల్మూర్: ఎన్‌సీసీతో సేవాభావ దృక్పథం అలవడుతుందని ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండలంలోని కొండనాగుల ఉమామహేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎమ్మెల్యే ఎన్‌సీసీ విభాగాన్ని ప్రారంభించారు. ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు ఉన్నతమైన వ్యక్తిత్వం అలవడుతుందన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

ఉప్పునుంతల: సీపీఎస్‌ను రద్దుచేయాలని కోరుతూ పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉప్పునుంతలకు వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. బిచ్యానాయక్, శ్యాంసుందర్‌గౌడ్, అజ్మతుల్లా, రాములు నాయక్, నర్సింహ్మారెడ్డి, అమీర్‌పాషా, లక్ష్మణ్, గోపి, శ్యామలగౌరీ, కల్పన, రాజవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి



నాగర్‌కర్నూల్ రూరల్: గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని సీఐటీయూ నాయకులు ఆర్. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన పంచాయతీ కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అంజనేయులు సహాయ కార్యదర్శి నర్సింహ, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి మల్లేష్ ఉపాధ్యక్షుడు రామకృష్ణ, బాలస్వామి, సుల్తాన్, చిట్టెమ్మ, వెంకటయ్య, నాగయ్య ఉన్నారు.

ఓట్ల తొలగింపుపై ఫిర్యాదు

బిజినేపల్లి: మండలంలోని పాలెం గ్రామ పంచాయతీకి చెందిన ఓటరు లిస్టులో తొలగించిన ఓట్లపై గ్రామస్తులు శుక్రవారం తహసీల్దార్ ఎండీ మున్నీరుద్దీన్‌కు ఫిర్యాదు చేశారు. జాబితాలో ఓటర్ల పేర్లు ఎందుకు తొలగించారో తెలపాలని కోరారు.

వరిసాగులో మెళకువలు పాటించాలి

కొల్లాపూర్: వరిసాగులో రైతులు మెళకువలు పాటించాలని ఇన్‌చార్జ్ ఏడీఏ చిన్నహుస్సేన్ యాదవ్ సూచించారు. శుక్రవారం ఆయన మండలంలోని ఎన్మన్‌బెట్లలో వరి సాగును పరిశీలించారు. పైరులో సూక్ష్మధాతు లోపాలు ఉన్నట్లు గుర్తించి, వాటి నివారణకు వాడాల్సిన మందుల గూర్చి రైతులకు వివరించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగంలో రైతులు తప్పనిసరిగా వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు ఉన్నారు.

అధ్యాపకులకు సన్మానం

కల్వకుర్తి: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న రామకృష్ణ లెక్చరర్ హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ ప్రవేశం పొందాడని కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీపాద శార్వాణి శుక్రవారం తెలిపారు. అదేవిధంగా కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్లు శెట్టి శ్రీనివాస్, వెంకటేష్‌లు ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల నుంచి డాక్టరేట్లు పొందినవారిని సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల లెక్చలర్లు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

ఓటర్ జాబితా ప్రదర్శన

తిమ్మాజిపేట: మండలంలోని పోతిరెడ్డిపల్లిలో శుక్రవారం గ్రామ ఓటర్ల జాబితాను అధికారులు, నాయకులు ప్రదర్శించారు. గ్రామంలో 10 వార్డులు ఉండగా, 909 మంది పురుష ఓటర్లు, 971 మహిళా ఓటర్లు మొత్తం 1880 మంది ఓటర్లు ఉన్నట్లు ఎంపీడీఓ తెలిపారు. తిమ్మాజిపేట మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉండగా, 12 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య, మాజీ సర్పంచ్ బాల్‌రాజ, మాజీ చైర్మన్ తిరుపతయ్య, నాయకులు జంగిరెడ్డి, తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

యూరియా అందించాలని వినతి

కందనూలు: రైతులకు యూరియాను సకాలంలో అందించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. సుబ్బారెడ్డి, శ్రీశైలం, జిల్లా జనరల్ సెక్రెటరీ నాగేందర్ గౌడ్, పోల్దాస్ రాము, ఆఫీస్ సెక్రెటరీ చందు, రాజరామేశ్వర రావు, బొట్టు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రికి ఘన స్వాగతం

కొల్లాపూర్‌రూరల్: మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఆయన తనయుడు సాయికుమార్‌యాదవ్‌కు సోమశిలలో బీఆర్ఎస్ నాయకులు పూలమాలతో ఘనస్వాగతం పలికారు. శ్రీనివాస్‌యాదవ్ వియ్యంకుడు ముళ్ళ రాజ్‌కుమార్‌గౌడ్ అస్థికలు కృష్ణానదిలో కలిపేందుకు వీఐపీ ఘాట్ వద్ద వచ్చారు. వేదపండితుల మంత్రోచ్ఛరణాల మధ్య పూజలు నిర్వహించారు. విజయ రామారావు, తదితరులు ఉన్నారు.



అర్హులందరికీ సంక్షేమ పథకాలు

నాగర్‌కర్నూల్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించే బాధ్యత అధికారులదేనని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ పట్టణం, మండలాలకు సబంధించిన లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కోడేరు: మండలంలో సింగాయిపల్లి, రాజాపూర్ గ్రామాలకు చెందిన చంద్రయ్య, గట్టయ్యలకు సీఎంఆర్‌ఎఫ్‌ఫండ్ నుంచి రూ.60 వేలు, రూ. 38వేల మంజూరయ్యాయి. ఈ మేరకు కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు జగన్, కుర్మయ్యయాదవ్ బాధితులకు చెక్కులు పంపిణీ చేశారు. చిన్న నాయక్, నర్సింహ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బురద రోడ్లపై వరినాట్లు నాటి నిరసన



పెద్దకొత్తపల్లి: మండలంలోని యాపట్లలో బురదమయంగా ఉన్న రోడ్లపై వరినాట్లు నాటి మహిళలు శుక్రవారం నిరసన తెలిపారు. రోడ్లు బాగుచేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోయారు.

లట్టుపల్లిలో బలరాముడి జయంతి

బిజినేపల్లి: మండలంలోని లట్టుపల్లిలో శుక్రవారం ఉదయం భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో బలరాముడి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాముడి చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆకుల గంగాధర్, కృష్ణారెడ్డి, గోవిందునాయక్, చందులాల్, వెంకట్‌రెడ్డి, సాయిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, రాజేందర్‌గౌడు, గోపాల్‌నాయక్, సురేష్, చిన్నయ్య, బద్రయ్య, కృష్ణయ్య, రాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మకు బోనాలు



పెంట్లవెల్లి: మండల కేంద్రంలో తెలుగు సంఘం మత్స్యకారుల ఆధ్వర్యంలో శుక్రవారం గంగమ్మకు బోనాలు వెల్లారు. మహిళలు ఊరేగింపుగా వెళ్లి గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు వారికి స్వాగతం పలికి గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు.

ఉద్యానవన పంటలను కాపాడుకోవాలి

తాడూరు: ఉద్యానవన పంటలను కాపాడుకోవాలని జిల్లా అధికారి కన్నా జగన్ కోరారు. శుక్రవారం మండలంలోని మేడిపూర్, పోల్మూరు గ్రామాల్లో సాగు చేసిన బంతి పూల తోట కూరగాయాల తోటలను ఆయన పరిశీలించారు. తోటల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని సూచించారు.

రక్తదానం ప్రాణాదానం

నాగర్‌కర్నూల్ క్రైం: రక్తదానంతో ఒకరి ప్రాణాన్ని కాపాడినవారమవుతామని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని దేశిటిక్యాలలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. రెడ్ క్రాస్ సెక్రెటరీ రమేష్ రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, సభ్యులు కృష్ణారావు,శ్రీనివాసులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ



చారకొండ: సీజనల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని డీఎంహెచ్ఓ రవికుమార్ అన్నారు. శుక్రవారం డ్రై డేను పురస్కరించుకొని మండలంలోని జూపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాల్లో వీధులను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మండల వైద్యాధికారి మంజుభార్గవి, హెచ్ఈఓ ఎన్‌డీవీ చారి, డా. ప్రియాంక, శ్రీనివాసులు, పర్వతాలు, గౌరి, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్,ఆశా వర్కర్లు వలీయా, సనా, రజియా ఉన్నారు.

చెర్కూర్‌లో డ్రైడే

వెల్దండ: మండలంలోని చెర్కూర్‌లో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీ, హెచ్ఐవీ, హెచ్‌టీఎస్, డీఎం తదితర వాటిని స్కానింగ్ చేశారు. అనంతరం సీజనల్ వ్యాధులపై డిప్యూటీ డీఎంహెచ్ఓ భీమా నాయక్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ సింధు, పవన్, కల్యాణ్, శ్రీనివాస్, పర్వతాలు, మురళీకృష్ణ, గౌరీకుమార్, శ్రీనివాస్, లక్ష్మణ్, చంద్రకళ, పద్మావతి, హరిబాయ్, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

ఉద్యోగులు జేఏసీ డివిజన్ కమిటీ ఎన్నిక



కొల్లాపూర్: పట్టణంలో జిల్లా కార్యదర్శి పి.సంజీవ్ సమక్షంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ విభాగాలకు చెందిన ఉద్యోగులు హాజరయ్యారు. డివిజన్ కమిటీ చైర్మన్‌గా జీకే.వెంకటేష్, జనరల్ సెక్రటరీగా చంద్రశేఖర్‌గౌడ్, అడిషనల్ సెక్రటరీగా డి.శ్రీకాంత్, కో చైర్మన్లుగా కే.శంకర్ నాయక్, దుర్గాప్రసాద్, వరప్రసాద్, రవీందర్, రామకృష్ణ, బి.రాంచందర్‌రావు, సురేష్, వైస్ చైర్మన్‌గా ఎం.రమేష్, డిప్యూటీ జనరల్ సెక్రటరీలుగా ఏ.సురేందర్, బి.కృష్ణప్రసాద్, శ్రీనివాసరావు, ఫైనాన్స్ సెక్రటరీగా నాగరాజు, పబ్లిసిటీ సెక్రటరీగా బాలరాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ గెజిటెడ్, కార్మిక, పెన్షనర్ల సంఘం సంయుక్త కార్యాచరణ సమితి(టీజీఈజేఏసీ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 వతేదీన నిర్వహించే పాత పెన్షన్ సాధన పోరాట సభను ఉద్యోగులు విజయవంతం చేయాలని కోరారు.

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం


ఉప్పునుంతల జెడ్పీహెచ్ఎస్‌లో ప్రదర్శనలను తిలకిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఉప్పునుంతల: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి బోధనాభ్యాసన సామాగ్రి మేళాను ఎమ్మెల్యే ప్రారంభించారు. మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనాభ్యాసన సామాగ్రిని ఎమ్మెల్యే తిలకించారు. తెలుగు, ఆంగ్లం, గణితం, సామాన్య శాస్త్రం సబ్జెక్టుల వారిగా ఉత్తమంగా తయారు చేసిన వాటిని 12 ప్రదర్శనలు జిల్లా స్థాయి మేళాకు ఎంపిక చేశారు. అనంతరం తిప్పర్తి ప్రశాంత్‌రెడ్డి ఆర్థిక సహకారంతో పాఠశాల విద్యార్థులకు ప్యాడ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఎంఈఓ చంద్రశేఖర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, నాయకులు అనంతరెడ్డి, నర్సింహరెడ్డి, నర్సింహరావు, ప్రశాంత్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, శ్రీను, పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఆయా పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొలిశెట్టిపల్లిలో

బల్మూర్: మండలంలోని పోలిశెట్టిపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ బోధనాభ్యాసన మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీఎల్ఎం మేళాతో విద్యార్థుల్లో అభ్యాసన ప్రక్రియ మెరుగు పడుతుందదన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పరగా రవి, ఎంఈఓ విష్ణుమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్‌గౌడ్, కాశన్నయాదవ్, సంపంగి రమేష్, గంట్ల సేనీల్, మాశన్న, హెచ్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల బోధనోపకరణల(టీఎల్ఎం) మేళా నిర్వహించారు. ఎంఈఓ సత్యనారాయణశెట్టి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం

కోడేరు: మండలంలోని ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎం, టీఎల్ఎం మేళాను ఎంఈఓ కార్యాలయంలో నిర్వహించారు. ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్, మండల విద్యాధికారి భాస్కర్‌శర్మ హాజరయ్యారు. అనంతరం ఎఫ్ఎల్ఎం, టీఎల్ఎంలు మేళలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాఘవేంద్ర, శ్రీశైలం, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీఎల్ఎం మేళా ప్రారంభం

తాడూరు: ఎఫ్ఎల్ఎం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో టీఎల్ఎం మేళాను ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. జీహెచ్ఎంలు త్యాగరాజు గౌడ్, శేఖర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.